
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 237 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 28 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 237 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 28 july 2024 PAGES : 8 PRICE : 3/-

# రాష్ట్రంపై వివక్ష



- మోదీ రాష్ట్రాన్ని తీరని అన్యాయం చేశారు
- గుజరాత్, బీహార్‌లా తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఆయన్ను కోరాం
- వివక్ష చూపకుండా పెద్దన్నలా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసాం
- ఈ మాటలు నేను ఎక్కడో చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా
- అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి.. డిప్యూటీ సీఎం చేస్తా
- అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా.. నాలుగేళ్లలో పూర్తి చేస్తాం
- పాతబస్తీలో మెట్రో నిర్మాణం చేపడతామన్న రేవంత్ రెడ్డి
- అభివృద్ధి చేసి చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ కోసం ఓట్లు అడుగుతానన్న సీఎం
- అందుకే, అక్బరుద్దీన్‌కు కొడంగల్ బీఫామ్ ఇచ్చి గెలిపిస్తానన్న సీఎం

హైదరాబాద్

పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ... పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని - మిగతా3లో



## మావోయిస్టుల కోసం జల్లెడ

- మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్
- మావోయిస్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు
- జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు

హైదరాబాద్

ఒకవైపు ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతుంటే.. మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే జూలై 28 నుండి మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్కరణ వారోత్సవాల నేపథ్యంలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తుగా అప్రమత్తం అయ్యారు. అడవులను జల్లెడ పడుతూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ కూడా అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పిలుపు నిచ్చింది.. జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఒకవైపు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుంటే, మరో వైపు మావోయిస్టులు లేఖలు విడుదల - మిగతా3లో

## ఘోర రోడ్డు ప్రమాదం..



- అదుపుతప్పి లోయలోపడ్డ టాటా సుమో..
- ఒకే కుటుంబంలోని 8 మంది దుర్మరణం..
- మృతుల్లో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఐదుగురు చిన్నారులు

## ఆలేరు మండల కేంద్రంలో అధ్వాన్నంగా ఉన్న దారులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు

టిఏపిఆర్పిఏ బొమ్మకంటి బాలరాజు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 27** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పలు రహదారుల తో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టిఏపిఆర్పిఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు శనివారం మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు లో గల ప్రభుత్వ కార్యాలయాలకు తమ పనుల నిమిత్తం వస్తున్న పెన్షనర్లు ప్రజలు, మహిళలు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధాకరం వ్యక్తం చేశారు. పోస్టు ఆఫీసు గ్రంథాలయం టెలిఫోన్ ఎక్స్ చేంజ్ కి వెళ్ళే దారి అధ్వాన్నంగా దారుణంగా బురద మయం కావడంతో ముఖ్యంగా వృద్ధులు తీవ్ర అవస్థలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.



## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు

- ఐఎస్ఐ భారీ కుట్ర!
- పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు సమాచారం
- తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్
- పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టిచేందుకు ఐఎస్ఐ ప్రణాళిక

# టార్గెట్ 2026

- గ్రేటర్‌పై కాంగ్రెస్ గురి...
- గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు
- సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు



హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కి తెరదీసిందా? అన్న ప్రశ్నకు రాష్ట్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులే అవునని సమాధానం చెబుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు కురిపించింది. సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు. పైగా గ్రేటర్ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే జీహెచ్ఎంసీ, - మిగతా3లో



## నీతి ఆయోగ్ కీలక భేటీకి నితీశ్ కుమార్ డుమ్మా

- మరోసారి చర్చనీయాంశంగా సీఎం వ్యవహారశైలి
- ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్
- ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరు
- అయితే, మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక భేటీకి సీఎం నితీశ్ హాజరుకాకపోవడంపై దేశ రాజకీయాల్లో అప్పుడే చర్చ మొదలైంది
- తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది

# ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం

- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్
- సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారు
- కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశాం

హైదరాబాద్

కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులు అయినా రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్ర పర్యాటక మంత్రిగా నగరానికి చేసిందేమీ లేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. అయినా ఎలాంటి సహకారం లేదని విమర్శించారు. గంగా ప్రక్షాళనకు బడ్జెట్ కేటాయించిన కేంద్రం.. మూసీ అభివృద్ధికి మాత్రం ఎందుకు ఇవ్వదని నిలదీశారు. కారణం లేకుండానే కేసీఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, దానికి - మిగతా3లో



వెలుగు
ఆదివారం 28 జూలై 2024

# న్యూ భవాని నగర్ ముఖ ద్వారంను ప్రారంభించిన మేయర్ డిప్యూటీ మేయర్






సొంత నిధులతో ముఖద్వారాన్ని ఏర్పాటు చేసిన కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 28** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరంతరం కాలనీ వాసులకు అండగా ఉంటూ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తు తమ సొంత నిధులతో కాలనీ కమాన్ ఏర్పాటు చేసిన డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ కాలని వాసుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప న్యూ భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్,ఉపాధ్యక్షుడు సాయిబాబా,జనరల్ సెక్రెటరీ సంపత్, లెక్చరర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు అర్జున్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకం పైన మహిళా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 27** మెట్ పల్లి మున్సిపల్ సమావేశ మందిరంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకాలు పై మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్ డీఎంసీ సునీత టీఎంసీ సోమిడి శివ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ సి ఒ జ్యోతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య అధ్యక్షుల ఆర్పీ లు మహిళా మండలి సభ్యులకు మహిళా శక్తి పథకాలను వివరించాలని అలాగే మహిళా అభిరుచి చేయూత అందించాలని మహిళ క్యాంటీన్ శ్రీనిధి లింకేజీ బ్యాంకు లింకేజీ ద్వారా రెండు కోట్ల 20 లక్షల రూపాయలు రుణాలు మున్సిపాలిటీకి నిధులు కేటాయించారని దీనిని సద్వినియోగం చేసుకునేందుకు మహిళా గ్రూపులు ముందుకు రావాలని మహిళా సంఘం సభ్యులు రెండు లక్షల బీమా ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల సౌకర్యాలు ఉన్నాయని దీని ద్వారా లబ్ధి పొందేందుకు అదే విధంగా ఫుడ్ క్యాంటీన్లు మక్క అటుకులు ప్యాలాలు తయారు చేసే చిన్న పరిశ్రమలు ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేసే స్కూల్ డ్రెస్సులు అంగన్ వాడి పిల్లలకు ఇచ్చే డ్రస్సులు ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాల ద్వారా ఇప్పించడం ప్రభుత్వ హాస్పిటల్ లో ఫుడ్ క్యాంటీన్ వంటి సౌకర్యాలు ఉన్నాయని దీనిని మహిళా సంఘాల వారు ముందుకు వచ్చేలా వారికి అవగాహన చేయాలని చిన్న పరిశ్రమ మహిళలు ముందుకు వచ్చేలా రుణాలు ఇప్పించి మహిళలకు మహిళా సంఘాల వారికి లబ్ధి చేకూర్చాలని తెలియజేశారు

# భారీ వర్షాల కారణంగా మెట్‌పల్లి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 27** మెట్ పల్లి పట్టణంలో వర్షాలు నిర్విరామంగా కురుస్తున్న సందర్భంగా రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు మరింత కురిసే అవకాశం ఉన్నందున మెట్ పల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రెవెన్యూ అత్యవసర శాఖల అధికారులు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రానున్న మరో నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, నిరంతర వర్షాల కారణంగా పట్టణంలో ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో చెరువు కట్టలు తెగిపోకుండా అవసరమైన చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్తు స్తంభాల కు ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు ఈగలు వృద్ధి చెందకుండా మలేరియా డెంగీ ఫైలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డేను నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో తాగు నీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీ లు గుర్తించి పైప్ లైన్ లను వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్' పనితీరు అమోఘం



రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన సుదర్శన్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ పనితీరు అమోఘం అనిపిస్తోంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కసరత్తులో ఎస్-400 భారీ విజయాన్ని నమోదు చేసింది. శత్రువు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్యాకేజీలో ఏకంగా 80 శాతం విమానాలను కూల్చివేసింది. ప్యాకేజీలోని మిగతా విమానాలను సైతం విజయవంతంగా వెనక్కి తరిమికొట్టింది. మొత్తంగా శత్రువు తన మిషన్లను నిలిపివేసేలా ఎస్-400 సమర్థవంతంగా పనిచేసింది. తన అమ్ములపొదిలోని లాంగ్-రేంజ్ ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను మోహరించి ఈ ప్రయోగాన్ని చేపట్టినట్టు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి. వాయు సేనలో ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ సంపూర్ణ ఏకీకరణను చాటిచెప్పడమే లక్ష్యంగా ఎయిర్‌ఫోర్స్ ఈ కసరత్తు నిర్వహించినట్టు సంబంధిత వర్గాలు వివరించాయి. ఎస్-400 ఆయుధ వ్యవస్థ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు నిజమైన యుద్ధ విమానాలను ఉపయోగించినట్టు పేర్కొన్నాయి. ఈ కసరత్తుతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ భారత వైమానిక దళ వ్యవస్థతో సంపూర్ణంగా ఏకీకృతం అయింది. ఇప్పటికే మూడు ఎస్-400 స్క్వాడ్రన్లు వాయు సేనలో భాగమవ్వగా.. 2026లో మరో రెండు రష్యా నుంచి భారత్‌కు అందుతాయని అంచనాగా ఉంది. ఎస్-400 సిస్టమ్‌ల సరఫరాను వేగవంతం చేయాలని ఇటీవల కూడా రష్యాను భారత్ కోరింది. కాగా ఎస్-400 ఐదు స్క్వాడ్రన్‌ల కొనుగోలుకు రష్యాతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విలువ ఏకంగా రూ.35,000 కోట్లకు పైమాటే. ఈ మేరకు ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఇటీవలే స్వదేశీ ఎంఆర్-ఎస్ఏఎం, ఆకాశ్ క్షిపణి వ్యవస్థలతో పాటు ఇజ్రాయెల్ తయారీ స్పైడర్ క్విక్ రియాక్షన్ సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణ వ్యవస్థలను సమకూర్చుకున్న భారత వాయు సేన.. ఎస్-400 కూడా పూర్తి స్థాయిలో చేరితే ఒక గేమ్ ఛేంజర్‌లా మారడం ఖాయమని విశ్వసిస్తోంది. కాగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను ప్రస్తుతం 'సుదర్శన్'గా పిలుస్తున్నారు. శ్రీకృష్ణ భగవానుడి చేతిలోని 'సుదర్శన చక్రం' స్ఫురించేలా ఈ పేరు పెట్టారు.

## హైదరాబాద్‌లో కొత్త వైరస్... తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

ఎక్స్ వేదికగా భాగ్యనగర వాసులను అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ

నోరో వైరస్ వ్యాధి కలుషిత నీరు, ఆహారంతో వ్యాపిస్తుందని హెచ్చరిక

చేతులు సబ్బుతో కడుక్కోవడం, కాచి చల్లార్చిన నీరు తాగడం చేయాలని సూచన




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 27** హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్ పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగర వాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగర వాసులకు సూచనలు చేసింది. నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది. ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్ పురా మలక్ పేట డబీర్ పురా పురానా హవేలీ, మొఘల్ పురా లతో పాటు పలు ప్రాంతాల్లోనూ కేసులు నమోదు అయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.

కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.

ఇంటిని, పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి...

## కేటీఆర్‌ను కలిసిన పీర్జాది గూడ మేయర్ జక్క కార్పొరేటర్లు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 28** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు కొల్తూరి మహేష్ మధుసూధన్ రెడ్డి దొంతిరి హరి శంకర్ రెడ్డి నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘు వర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అవిశ్వాస తీర్మాణం పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం పై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పై కేటిఆర్ దిశా నిర్దేశం చేశారని వారు తెలియజేశారు

## నూతన మేయర్ అజయ్ డిప్యూటీ మేయర్ స్రవంతి లకు శుభాకాంక్షలు

బీసీ ఐక్యవేదిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం

బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప





**షణ్ముఖ వెలుగు, మేడిపల్లి ప్రతినిధి జులై 27** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ లను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఐక్య వేదిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్ బీసీ సంఘం నాయకులు వాసూరి జంపన్న అయిల సురేందర్ క్రాంతి కుమార్ ఏనుకపల్లి శ్రీను తదితరులు పాల్గొని నూతన మేయర్ డిప్యూటీ మేయర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలోని 13 మంది డీఎస్పీ లకు పదోన్నతులు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 27** తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీ లకు అడిషనల్ ఎస్పీలు గా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలు గా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్ర రెడ్డి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లో పనిచేస్తున్న బి. ప్రతాప్ కుమార్ ఎ.విశ్వప్రసాద్, ఏసీబీ లో డీఎస్పీలు గా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణా గౌడ్ డి.కమలాకర్‌రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంబర్ పేట లోని పీటీసీలో డీఎస్పీలు గా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు, పిచ్చయ్య, ఇంటెలిజెన్స్ లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్ లోని సీసీఎస్ లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్ కు అడిషనల్ ఎస్పీలు గా ప్రమోషన్ కల్పించారు. హైదరాబాద్ లోని టీజీపీఏ లో ఉన్న ఎండీ.మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీ గా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవి గుప్తా ఆదేశించారుఝ

# కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్" అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటించలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమానించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోడానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

### కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా?

ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరుకావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని




నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు..

### తెలంగాణకు కేటాయింపులున్నాయ్...

కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరు వేల కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్‌లో లక్షల మంది తెలంగాణ మహిళలకు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పదిలక్షల నిధులను కేటాయించిందని వెల్లడించారు. గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. "గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదు" అని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కొట్లాటలా అని ప్రశ్నించారు. కేసీఆర్ పంథాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.

### బడ్జెట్‌పై విమర్శలు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు.

# రాష్ట్రంపై వివక్ష

-మొదటిపేజీ తరువాయి

చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి.. దగ్గరుండి నామినేషన్ వేయిస్తానని.. గెలిపించి ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు.

రియల్ వ్యాపారుల కోసం మెట్రో ప్రతిపాదన

పాతబస్తీ మెట్రో నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు గత ప్రభుత్వం టెండర్లు పిలిచిందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ సంస్థల భూముల ధరలను పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో రైలు ప్రతిపాదించారన్నారు. ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీకి మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.

ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ

రెండో దశ మెట్రోకు నిధులు కోరితే కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పాతబస్తీకి, ఎయిర్ పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మిస్తామన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే ప్రారంభించామన్నారు. పాతబస్తీని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ అని సీఎం వ్యాఖ్యానించారు. రెండో విడత మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం కాకిలెక్కలు చెప్పిందని ఆరోపించారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తాము వచ్చాక పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విషయమై రీడిజైన్ చేశామన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించానన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్లే పాతబస్తీ మెట్రో కల నెరవేరలేదన్నారు. గత ప్రభుత్వంలా హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తాం, లండన్ చేస్తామని తాము చెప్పమని... కానీ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పెద్దన్నలా ఉండాలని మోదీని కోరా

రాష్ట్రాల పట్ల పెద్దన్నలా వ్యవహరించాలని తాను ప్రధాని మోదీని పలుమార్లు కోరానన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధానిని పెద్దన్న అంటే తప్పేమిటని ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని మోదీని కోరినట్లు చెప్పారు. కానీ కేవలం బీహార్, గుజరాత్ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని ఆరోపించారు.

మెట్రో నిర్మాణంపై ఎల్ అండ్ టీతో చర్చలు జరుగుతున్నాయన్నారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మాణానికి టెండర్లు గత ప్రభుత్వం పిలిచిందన్నారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ వరకు 33 కి.మీ. నిర్మాణానికి టెండర్లు వేశామని.. స్థిరాస్తి సంస్థలకు మేలు చేసేందుకే..ఆ మార్గంలో మెట్రో అని తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నిర్మించనుందన్నారు. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం ఉంటుందన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే.. కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే మొదలుపెట్టామన్నారు. పాతబస్తీ, ఎయిర్‌పోర్ట్‌కు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని రేవంత్ వెల్లడించారు.

హరీశ్‌రావుపై సీఎం ఫైర్

అంతకుముందు కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. గొర్రెల పథకంలో రూ.700 కోట్లు స్వాహా చేశారని.. బతుకమ్మ చీరల విషయంలో కూడా దోపిడీ జరిగిందన్నారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్.. అమ్మకాల లెక్కలు చెప్పట్లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు వేల



కోట్ల విలువచేసే భూములు అమ్మేశారన్నారు. కాళేశ్వరంలోనూ భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన గొర్రెల పంపిణీ.. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. పాలమూరు జిల్లా ప్రజలకు కేసీఆర్‌కు ఏం ద్రోహం చేశారని ప్రశ్నించారు. పాలమూరు ప్రజలు అంటే కేసీఆర్‌కు ఎందుకు కోపమన్నారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పాలమూరు వెనుకబాటుకు బీఆర్ఎస్సే కారణమన్నారు. రంగారెడ్డిజిల్లాలో కూడా వేల కోట్ల విలువైన భూములు అమ్మేశారన్నారు. బీఆర్ఎస్ ఆలోచన, విధానం రెండూమారలేదన్నారు. బీఆర్ఎస్ తీరు వల్లే కేంద్ర బడ్జెట్‌లో ఒక్కపైసా కూడా రాలేదని విమర్శించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని.. చేవెళ్ల- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిర్వీర్యం చేశారని విమర్శించారు. కట్టడాల గురించి చెబుతున్నారు.. అప్పుల సంగతేంటని ప్రశ్నించారు. సభ్యులు మాట్లాడే తప్పును సరిచేసే బాధ్యత తనకుందన్నారు. సభలో అబద్ధాలు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. హరీశ్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల దగ్గర మీటర్లు పెడతామని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంతకాలు చేసిందన్నారు. ప్రతిపక్షం విలువైన సూచనలు చేస్తే తీసుకుంటామని సూచించారు. ప్రతిపక్ష నేత రాకపోయినా ఆ సమయాన్ని వారి పార్టీకి ఇచ్చామన్నారు. మీటర్లు పెట్టమన్నా.. పెట్టలేదని హరీష్ పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. కేంద్రం, రాష్ట్రం, డిస్కంలు 2017 జనవరిలో ఒప్పందం చేసుకున్నాయన్నారు. 2017జూన్ 13లోపు మోటార్లకు మీటర్లు పెడతామని సంతకం చేశారని తెలిపారు. అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, గోపాల్‌రావు సంతకాలు చేశారన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని ఒప్పుకున్నారని తెలిపారు. హరీశ్‌రావుకు హాఫ్ నాలెడ్జ్, పెద్దాయనకు ఫుల్ నాలెడ్జ్ అంటూ ఎద్దేవా చేశారు. హరీశ్ చెప్పిన తప్పులను రికార్డుల నుంచి తొలగించాలని సీఎం రేవంత్ కోరారు.

# టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎడ్‌సెట్, పీఈసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 12 నుంచి 16వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 21న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 22 నుంచి 23వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 24న వెబ్ ఆప్షన్స్‌ను




ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 30వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 31 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

**పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..**

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 13 నుంచి 14వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 14న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 16 నుంచి 17వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 18న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 20వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

## టార్గెట్ 2026

-మొదటిపేజీ తరువాయి



జలమండలి, హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైలు వంటి ఇతరాత్ర విభాగాలు స్టేట్ బడ్జెట్ పైనే ఆశలు పెట్టుకుని పంపిన ప్రతిపాదనలకు అంతంతమాత్రంగా నిధుల కేటాయింపులు జరిగేవి. కానీ ఈ సారి సిటీలో అభివృద్ధి, మౌలిక వసతుల నిర్వహణలో కీలక పాత్ర పోషించే వివిధ విభాగాలు ఊహించని విధంగా సర్కారు నిధులు కేటాయించింది. జీహెచ్ఎంసీ మొదలుకుని జంట నగరవాసుల దాహార్తిని తీర్చే జలమండలితో పాటు గ్రేటర్ పరిధిలో ఔటర్ బయటనున్న స్థానిక సంస్థల పరిధిలో ఆస్తుల పరిరక్షణ, విపత్తుల నివారణ కోసం ఇటీవలే ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు సైతం రూ. 200 కోట్లను సర్కారు కేటాయించింది. ఆర్థిక సంవత్సరం( 2024-25) కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహానగరానికి పెద్ద పీట వేసిందనే చెప్పవచ్చు.సమైక్య, ప్రత్యేక పాలనలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు జీహెచ్ఎంసీకి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్ఎంసీకి రూ.3065 కేటాయింపులు జరపటంతో బల్ది?యాకు కాస్త ఊరట కల్గింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీహెచ్ఎంసీకి రూ. 5 వేల కోట్లను కేటాయించాలని కావాలని అధికారులు కోరగా రూ. 3065 కేటాయించటంతో పాటు హైదరాబాద్ మహానగరంలో ప్రత్యేకంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ.10 వేల కోట్లను కూడా కేటాయించటం జీహెచ్ఎంసీ చరిత్రలోనే ఫస్ట్ టైమ్ గా చెప్పుకోవచ్చు.జీహెచ్ఎంసీకి రూ.3065, జలమండలికి రూ.3385 కోట్లు, హెచ్ఎండీఏకు రూ.500 కోట్లు, మెట్రో రైలు విస్తరణ (పాతబస్తీ)కి రూ.500 కోట్లు, ఏయిర్ పోర్టు మెట్రోరైలుకు రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలుకు రూ. 500 కోట్లు, హైడ్రాకు రూ. 200 కోట్లు, మూసీ సుందరీకరణ కు రూ.1500 కోట్లు, జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల మెరుగుకు రూ. 3050 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, ఎంఎంటీఎస్ కు జరిపిన రూ.50 కోట్లతో మొత్తం రూ.20 వేల కోట్లు కేటాయించిందంటే ముమ్మందు హైదరాబాద్ మహానగరంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధితో పాటు ఆత్యాధునిక రవాణ వ్యవస్థ మెట్రోరైలు కూడా కొత్తగా పలు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. ఈ బడ్జెట్ లో జరిపిన కేటాయింపులతో త్వరలోనే హైడ్రా యాక్షన్ లోకి రావటంతో పాటు మూసీ సుందరీకరణ, నగరంలో మౌలిక వసతులను మెరుగుపరిచే పనులను ప్రారంభించనున్నారు.భాగ్యనగర్ జీవనది అయిన మూసీ ప్రక్షాళన, పరిరక్షణ, సుందరీకరణ కు సంబంధించిన ఆర్థికంగా లైన్ క్లియర్ అయినట్టేనని చెప్పవచ్చు. ఏళ్ల తరబడి కాలుష్య కాసారంగ మారిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఎకలాజికల్, హెరిటేజ్, మెట్రో, టూరిజం నాలుగు జోన్లుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రాన్ని రూ. 10 వేల కోట్ల అభ్యర్థించినా, ఫలితం దక్కలేదు. కొత్త సర్కారు కొలువుదీరిన నాటి నుంచి మూసీపై ప్రత్యేక చొరవ చూపటంతో పాటు మూసీ సుందరీకరణ కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.1500 కోట్లను కేటాయించి, సర్కారు చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పవచ్చు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) పద్ధతిలో అభివృద్ధి చేయాలని భావిస్తున్న సర్కారు బడ్జెట్ లో కేటాయించిన రూ.1500 కోట్లను స్థల సేకరణ, మూసీలో కాలుష్య నివారణ కోసం వినియోగించనున్నట్లు సమాచారం.2020 డిసెంబర్ లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెల్చుకుని మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ తరపున బంజారాహిల్స్ డివిజన్ ను గెలుపొంది గద్వాల్ విజయలక్ష్మి మేయర్ గా 2021 ఫిబ్రవరి 11న ఎన్నికయ్యారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 11 తో ఆమె తన నాలుగేళ్ల పదవీ కాలం, అలాగే 2026 ఫిబ్రవరి లో కౌన్సిల్ పదవీకాలం ముగియనుంది. హైదరాబాద్ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్ లో జరిపిన భారీ కేటాయింపులతో ఎన్నికలొచ్చే లోపు మహానగర ప్రజలకు విజుబిలిటీగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నది సర్కారు వ్యూహంగా కన్పిస్తుంది.

## ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం

-మొదటిపేజీ తరువాయి

నిరసనగానే తాము ఆ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నామన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేట్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీరు పంప్ చేయడానికి అవకాశం లేదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. బడ్జెట్ లో హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించిన సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జీహెఎంసీ, వాటర్ బోర్డు, మెట్రోలకు ప్రభుత్వం ఆర్థిక ఊతం ఇచ్చిందని చెప్పారు.

## మావోయిస్టుల కోసం జల్లెడ



-మొదటిపేజీ తరువాయి

చేసి కాకరేపుతున్నారు. దీంతో తెలంగాణ ? చత్తిస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది.ప్రతియేట నిర్వహించే కార్యక్రమంలోనే భాగంగా జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు జరిగే మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, పీడిత ప్రజలంతా ఈ ఉత్సవాలలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ నీవురుగప్పిన నిప్పులా మారింది.. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోదావరి తీరం వెంట పోలీసుల నిఘా ముమ్మరం చేశారు. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, ములుగు లో ముమ్మరం తనిఖీలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.. గోదావరిలో ఇసుక ర్యాంపుల వద్ద ఉన్న వాహనాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషనులకు తరలించారు.ఒకవైపు పోలీసుల తనిఖీలు, హై అలెర్ట్ కొనసాగుతుంటే మరోవైపు మావోయిస్టులు లేఖలు విడుదల చేసి సవాల్ విసిరారు.. మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఉత్సవాల నేపథ్యంలో ఏం జరుగుతుందో అనే టెన్షన్ టెన్షన్ కొనసాగుతోంది.

# హిందూ వాహిని లో పలువురు యువకులు చేరిక

**జగిత్యాల జిల్లా హిందూ వాహిని కమిటీల ఏర్పాటు**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 26** జగిత్యాల జిల్లా కేంద్రంలో హిందు వాహిని ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర సంఘటన్ ముడుపు యాది రెడ్డి ఆధ్వర్యంలో హిందూ వాహిని లో పలువురు యువకులు చేరారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంఘటన్ ముడుపు యాది రెడ్డి పలువురికి హిందు వాహిని బాధ్యతలను అప్పగించారు. జగిత్యాల జిల్లా సంయోజక్ కొండబత్తిని అమర్ నాథ్ సహా సంయోజక్ వడ్లకొండ శ్రీనివాస్ మతులపురం శివాజీ సంపర్క్ ప్రముఖ్ గా కొడిపెల్లి విష్ణు ప్రచార ప్రముఖ్ గా గట్ల ప్రతాప్ మహిళా ప్రముఖ్ గా బూస గౌతమి యువ ప్రముఖ్ గా కునారపు గణేశ్ న్యాయ ప్రముఖ్ గా సూర్య ప్రసాద్ సమాచార ప్రముఖ్ గా అల్లె రాము ఆర్థిక ప్రముఖ్ గా కైలసపతి కార్యాలయ ప్రముఖ్ గా బూస కిషోర్ బోధన ప్రముఖ్ గా మిట్టపల్లి హరీష్ భూ ఆక్రమణ ప్రముఖ్ గా చిట్యాల రాకేష్ సున్నిత ప్రాంతాల ప్రముఖ్ గా అరుణ్ సాయి చట్ట విరుద్ధ ప్రముఖ్ గా సూర మహేష్ స్వావలంబన ప్రముఖ్ గా గోనే వినయ్ మరియు రాజు లను నియమించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని తెలంగాణా ప్రాంత సంఘటన్ ముడుపు యాది రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన దేశం అభివృధి లో మన హైందవ సంస్కృతి లో మనల్ని చూసి ఎన్నో దేశాలు నేర్చుకుంటూన్నాయి. అలాంటి తరుణంలో కొంత మంది రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి హిందువులని చిన్న చూపు చూస్తున్నారు. హిందువులు సంగటితం కావాల్సిన అవసరం సమయం వచ్చింది హిందూ మతము దూషించిన మన సంస్కృతిని అవమాన పరిచిన



వాళ్ళని తరిమి కొట్టాలని. దేశ కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క హిందూ వాహిని కార్యకర్త దేశం కోసం మన హైందవ ధర్మం పట్ల కట్టుబడి ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు తొందరలోనే జిల్లా వ్యాప్తంగ అన్ని గ్రామాల్లో మండల పట్టణ కేంద్రం లలో పూర్తి స్థాయి కమిటీలను వేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ వేముల సంతోష్ తెలంగాణ ప్రాంత అధ్యయన ప్రముఖ్ గట్ల ప్రకాష్ హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

**టేక్మాల్ ప్రతినిధి జులై 27** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీఎం తండా ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రాథోడ్ అనిల్ నోట్ బుక్స్ పెన్నులు పలకలు పంపిణీ చేశారు రాథోడ్ అనిల్ మాట్లాడుతూ అధిక సేవ కార్యక్రమాలకు దృఢసంకల్పం సామాజిక సేవ వేదిక సినీ నిర్మాత అందరిని ప్రేమ ఆత్మీయతతో పలకరించే మంచి మనసున్న మహారాజు తనకు ఉన్న దాంట్లో ఎంతో కొంత సాటి వారికి ఆర్థిక సాయం అందించే వ్యక్తి యువతను వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ఎవరైనా తన దగ్గరకు వెళితే ఆత్మీయంగా పలకరించి వారి బాగోగులు క్షుణ్ణంగా





అడిగి తెలుసుకునే మనసున్న మామిడి సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లేశం దాసు రాజు సంతు కృష్ణారెడ్డి నంద శ్రీను జగపతి యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ నగరంలో రెండు రోజులు వైన్ షాపులు బంద్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 27** హైదరాబాద్ లో బోనాల వేడుకలు వైభవంగా జరుగు తున్నాయి. అత్యంత వైభవంగా జరుపుకుంటున్న బోనాల పండుగ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు అవకత వకలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు మద్యం దుకాణాలు మూసి వేయాలని నిర్ణయించారు.



మహంకాళీ బోనాల పండు గను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు స్టార్ హెూటళ్లు రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపు లు మూసి వేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. దీంతో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు అన్ని మద్యం షాపులు మూతపడ నున్నాయి.

## కోరుట్ల జెడ్పీ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో ఘనంగా వనమహెూత్స కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 27** జగిత్యాల జిల్లా కోరుట్ల బాలికల జెడ్పీ హెచ్ పాఠశాలలో శిక్ష సప్తాహ వారోత్సవాలు జరుగుతున్నాయి 6వ రోజు కార్యక్రమాల్లో భాగంగా ఘనంగా వన మహెూత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యతను వివరించి వారి ఇండ్లలో మొక్కలు నాటుకునే




విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించారు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఎర్రచందనం మహెూగని ఎల్లో బెల్స్ పచ్చ గన్నేరు గులాబి వేప కానుగ వంటి పూలను మరియు నీడనిచ్చే చెట్లను నాటారు. విద్యార్థులు తయారుచేసిన ఐ లవ్ ట్రీస్ వంటి ప్ల కార్డులు ప్రదర్శించి గ్రీన్ ఫ్యాషన్ షో ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈకో క్లబ్ పిల్లలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు తెలిపారు పాఠశాల ఎన్ జి సి బాధ్యులు చౌల లక్ష్మీనారాయణ నాగరాజు సంతోష్ రవూఫ్ గంగా మోహన్ సుమలత అరుణ హేమలత రాధిక పిస్క వేణు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ సేవలు చిరస్మరణీయం

**రాఘవ సంస్థ అధ్యక్షుడు పులిపలుపుల మహేష్**

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 27** రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి



ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ దేశానికి విలువైన సేవలందించిన మహెూన్నతమైన వ్యక్తి అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని కొనియాడారు. భారతదేశ మిస్సైల్ మాన్ గా అబ్దుల్ కలాం పేరొందారని చెప్పారు. క్షిపణి సాంకేతిక అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని గుర్తు చేశారు. 1998లో ఫోక్రాన్ అణు పరీక్షలలో కీలకమైన సంస్థాగత సాంకేతిక రాజకీయ పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ప్రముఖ పాత్రికేయుడు ఎండీ ఖుర్షీద్ పాషా బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను నరేందర్ స్పందన ఫౌండేషన్ చైర్మన్ పంతం కృష్ణ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల శ్రీనివాస్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు ఐలి సందీప్ కాంగ్రెస్ నాయకుడు సూదగాని సాగర్ బిఆర్ఎస్ నాయకుడు ఎండి ఫయాజ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ జిల్లా సహాయ కార్యదర్శి మోరిగాడి సిద్దులు పట్టణ అధ్యక్షుడు మోరిగాడి ఉపేందర్ రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కళ్లెం జితేందర్ ఎండీ నజీర్ ఎర్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సేవలు సేవలు చిరస్మరణీయం

**ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావు.**

**పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాంకు నివాళులు**

**దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం**

**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి జులై 27** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో అంతరిక్ష పరిశోధనా రంగంలో కలాం చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని ఆయన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.తన రచనలతో నూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని గుర్తుచేశారు.రక్షణ శాఖలో శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవ చేశారని 2002 నుండి 2007 వరకు భారత రాష్ట్రపతిగా పనిచేశారని కొనియాడారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావుకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కళాశాల సిబ్బందితో కలిసి వన మహెూత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ



కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి రామయ్య పి నారాయణ రావు కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చలో హైదరాబాద్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి జులై 27** తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి లోని ఆర్డీవో ఆఫీస్ ఎంఈఓ ఆఫీసులలో ఈనెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు వంట చేయలేమని ఇతర సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం అధ్యక్షురాలు కూన సరస్వతి సులోచన ఏఐటీయూసీ నాయకుడు ఉస్మాన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంచి పేరు తీసుకురావటంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ మధ్యాహ్న భోజనానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచకుండా వారికి రావలసినటువంటి బకాయి బిల్లులు చెల్లించకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా ఆందోళన చేస్తుంటే నేటికీ కోడిగుడ్లు, 8,9 తరగతుల బిల్లులు చెల్లించలేదని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా పదివేల రూపాయల వేతనంపై నేటికీ స్పష్టత ఇవ్వడం లేదని, కార్మికులు వంట చేసేటప్పుడు ప్రమాదం జరిగితే కనీస ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడానికి పూనుకోవట్లేదని యూనిఫారం పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు ఉస్మాన్ తో పాటు సరస్వతి సులోచన భారత రాజ గంగు సుజాత మధ్యాహ్న భోజన కార్మికులు తదితరలు పాల్గొన్నారు

## దుర్గం చెరువులో దూకి సాఫ్ట్ వేర్ ఉద్యోగి ముషీరాబాద్ కు చెందిన బాలాజీ ఆత్మహత్య

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 27** ప్రియురాలు పెళ్లి చేసుకుందామని ఒత్తిడి చేయడంతో యువకుడు కుటుంబ సభ్యులకు ప్రేమ విషయం చెప్పలేక ప్రియురాలికి సమాధానం చెప్పలేక మానసిక ఒత్తిడితో ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మాదాపూర్ దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ కు చెందిన బాలాజీ మాదాపూర్ నాలెడ్జ్ సిటీలోని ఐటీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రోజూ వారిగానే ఈ నెల 24న ఉదయం ఆఫీస్ కు వచ్చాడు బాలాజీ. కానీ అర్ధరాత్రి అయిన బాలాజీ ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన అతని కుటుంబ సభ్యులు బాలాజీకి ఫోన్ చేశారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో స్నేహితులను విచారించారు. కానీ బాలాజీ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఈనెల 25వ తేదిన రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ఐటీ కంపెనీలో విచారించగా 24వ తేదీ రాత్రి 8:30 గంటలకు ఆఫీస్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. దగ్గరలోని సీసీ కెమెరాలను పరిశీలించగా మాదాపూర్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీద నుంచి కిందికి దూకి నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అక్కడి సిబ్బంది సహాయంతో పోలీసులు దుర్గం చెరువులో గాలిస్తుండగా శుక్రవారం సాయంత్రం నీటిలో బాలాజీ మృతదేహం లభ్యం అయింది. అతని దగ్గర ఉన్న ఐడీ కార్డు ఆధారంగా మృతుడు బాలాజీగా గుర్తించారు. బాలాజీ కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఆ యువతి పెళ్లి కోసం ఒత్తిడి చెయ్యగా ప్రేమ విషయం ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పలేక బాలాజీ ఆత్మహత్యకు కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని విప్ బీర్ల ఐలయ్య కు మెమోరాండం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 27** ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు శనివారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పనుపునూరి వీరేశం మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీ మెయిన్ గేట్ వద్ద ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మెమోరండం అందజేస్తూ ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటన వచ్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరడం జరిగిందని చెప్పారు. దీనికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందిస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా తప్పకుండా కృషి చేస్తానని సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతానని కూడా హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు ఆర్ జనార్ధన్ మోరిగాడి చంద్రశేఖర్ చెక్క వెంకటేష్ కేమిడి ఉప్పలయ్య ఇక్కిరి సహదేవ్ పద్మ సుదర్శన్ తుంగ కుమార్ పంగ రవి కామిటికారి అశోక్ ఎండీ సలీం బాంబే రవి నంద గంగేష్ జూకంటి శంకర్ పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com